ప్రభాత
# ఉదయం
తెలుగు దినపత్రిక

రిపోర్టర్లు కావలెను
అత్యంత ప్రజాదరణ పొందిన ప్రభాత ఉదయం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ వ్యాప్తంగా
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల వారీగా
రిపోర్టర్లు కావలెను.
ఉదయం
సంప్రదించండి
ఫోన్: 93910 89608

సంపుటి: 2 | సంచిక: 307 | పేజీలు: 4 | వెల: రూ.3/- | గురువారం 13 ఫిబ్రవరి 2025 | ఎడిటర్: ఎం.దామోదర్ రెడ్డి

# స్థానిక ఎన్నికలు మరింత ఆలస్యం




న్యాయపరమైన చిక్కులు రాకుండా చర్యలు
రిజర్వేషన్లపై ప్రభుత్వం మల్లగుల్లాలు
అధికారులతో సిఎం రేవంత్ రెడ్డి సమీక్ష
మిగిలిన వారి కోసం మరోమారు కులగణన

హైదరాబాద్, ఫిబ్రవరి 12 (ప్రభాత ఉదయం): తెలంగాణలో స్థానిక ఎన్నికల నిర్వహణపై స్పష్టత కానరావడం లేదు. ఓ వైపు సమీక్షలు చేస్తుంటే..మరోవైపు మళ్లీ కులగణకు అవకాశం ఇవ్వండతో అనుమానాలు తలెత్తుతున్నాయి. దీంతో ఆసల్యం తప్పదన్న భావన కూడా ఉంది. ఈనెల 15వ తేదీలోపు స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ వెలువడుతుందని భావించారు. కానీ, స్థానిక ఎన్నికలు మరింత ఆలస్యమయ్యే సూచనలు కనిపిస్తున్నాయి. మరోసారి కులగణన సర్వే చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. సర్వేలో పాల్గొనని వారికి ఈనెల 16 నుంచి 28 వరకు అవకాశం కల్పించింది. స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని స్పష్టం చేసింది. దీంతో రిజర్వేషన్ల బిల్లు ఆమోదం పొందాకే ఎన్నికలు నిర్వహించే అవకాశముంది. తెలంగాణ ప్రభుత్వం ఇటీవల ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించిన సామాజిక కులగణన సర్వేలో 1,03,889 మంది ఎన్యుమరేటర్లు పాల్గొన్నారు. 96.9శాతం అంటే3.50 కోట్ల మంది సర్వేలో పాల్గొని వివరాలు అందించారు. 3.1శాతం అంటే 16లక్షల మంది వివిధ కారణాల వల్ల వివరాలు అందించలేదు. అయితే ఈ లెక్కల ఆధారంగానే పంచాయతీ ఎన్నికలకు వేగంగా అడుగులు పడుతున్నాయి. సర్పంచ్, ఎంపీటీసీ ఎన్నికలను వెంట వెంటనే నిర్వహించనుందని సమాచారం. ఎన్నికలకు సన్నద్ధతపై ఇటు ప్రభుత్వం, అటు ఎన్నికల కమిషన్ అధికారులతో సమీక్షలు నిర్వహిస్తోంది. ఓటర్ల జాబితాను సైతం ఈసీ ఇటీవలే ప్రకటించింది. ముందుగా సర్పంచ్ ఎన్నికలు నిర్వహించాలని భావిస్తోంది. ఆ తర్వాత ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎలక్షన్స్ పెట్టే అవకాశం ఉంది. తాజాగా బుధవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కమాండ్ కంట్రోల్ సెంటర్ లో పంచాయతీ ఎన్నికలపై సీఎస్ శాంతి కుమారి, పంచాయతీరాజ్

..మిగతా 2లో



## సోమరులను తయారు చేస్తున్న ఉచిత పథకాలు

కష్టపడకుండానే డబ్బులు వస్తే..పనిచేస్తారా
రాజకీయ పార్టీల ఉచిత హామీలపై సుప్రీం వ్యాఖ్యలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 12 (ప్రభాత ఉదయం): ఉచిత పథకాలతో ప్రజల్లో కష్టపడే తత్వం పోతోందని, వారు పనులకు దూరంగా ఉ ంటున్నారని, రాజకీయ పార్టీల ఉచిత పథకాలను ఉద్దేశిస్తూ సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఎన్నికల సమయంలో ఆయా రాజకీయ పార్టీలు ఉచితాలను ప్రకటించే పద్ధతి మంచి కాదని వ్యాఖ్యానించింది. పట్టణ ప్రాంతాల్లో నిరాశ్రయులకు ఆశ్రయం కల్పించాలని దాఖల్కెన పిటిషన్పై విచారణ చేపట్టిన న్యాయస్థానం.. ఉచితాలపై ఈ వ్యాఖ్యలు చేసింది. 'ఉచిత పథకాలు మంచివి కావు. దురదృష్ట వశాత్తూ.. వీటి కారణంగా ప్రజలు కష్టపడి పని చేసేందుకు ఇష్టపడడం లేదు. ఉ చితంగా రేషన్, డబ్బులు అందుతున్నాయి. ఎలాంటి పని చేయకుండానే డబ్బులు వస్తుండటంతోనే ఇలా జరుగుతోంది. ప్రజలకు సౌకర్యాలు అందించాలన్న ప్రభుత్వాల ఉద్దేశం మంచిదే. కానీ, వారిని దేశ అభివృద్ధిలో భాగం చేయాలి. ఉచితాల ద్వారా అలా జరుగుతోందా..?ఎన్నికల్లో ఉచిత పథకాలు ప్రకటించే పద్ధతి సరైనది కాదు' అని జస్టిస్ బీఆర్.గవాయ్, జస్టిస్ అగస్టిన్ జార్జ్ మాసిహ్‌తో కూడిన ధర్మాసనం వ్యాఖ్యానించింది. కేంద్రప్రభుత్వం పట్టణ పేదరిక నిర్మూలన మిషన్ను పూర్తి చేసే పనిలో ఉందని.. నిరాశ్రయులకు ఆశ్రయం కల్పించడంతో పాటు పలు సమస్యలను పరిష్కరించేందుకు యోచిస్తున్నట్లు అటార్నీ జనరల్ ఆర్.వెంకటరమణి ఈసందర్భంగా ధర్మాసనానికి తెలిపారు. దీనిపై న్యాయస్థానం స్పందిస్తూ.. ఈ నిర్మూలన మిషన్ ఎంతకాలం పాటు పని చేస్తుందో తెలియజేయాలని కేంద్రాన్ని ఆదేశించింది. ఈ పిటిషన్ను మరో ఆరు వారాల తర్వాత విచారిస్తామని వాయిదా వేసింది.



ఫ్రాన్స్‌లో యుద్ధవీరులకు
## మోడీ నివాళి

మార్సెయిల్‌లో భారత కాన్సులేట్ కార్యాలయానికి ప్రారంభం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 12 (ప్రభాత ఉదయం): ఫ్రాన్స్‌లో ప్రధాని నరేంద్ర మోదీ మూడు రోజుల అధికారిక పర్యటన కొనసాగుతోంది. ఇందులో భాగంగా బుధవారంనాడు పలు కార్యక్రమాల్లో మోదీ పాల్గొన్నారు. దక్షిణ మార్సెయిల్‌లోని మజార్గ్యూస్ యుద్ధ శ్మశానవాటికను సందర్శించి మొదటి, రెండవ ప్రపంచ యుద్ధంలో అమరులైన భారత జవాన్లకు శ్రద్ధాంజలి ఘటించారు. ప్రధాని వెంట ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయెల్ మాక్రాన్ కూడా హాజరయ్యారు. మార్సెయిల్‌లో భారత కాన్సులేట్ కార్యాలయాన్ని కూడా మోదీ, మాక్రాన్ సంయుక్తంగా ప్రారంభించారు. కాంటినెంటల్ ఫ్రాన్స్‌లో తొలి భారత రాయబార కార్యాలయం ప్రారంభించడం ద్వారా ఇరుదేశాల మధ్య మరింత లోతైన సంబంధాలు ఏర్పడటంతో పాటు ఇరుదేశాల ప్రజల మధ్య సంబంధాలు, మల్టీ డైమన్షనల్ రిలేషన్‌షిప్‌కు బలం చేకూరిందని భారత విదేశాంగ శాఖ ప్రతినిధి రణధీర్ జైశ్వాల్ తెలిపారు. దీనికి ముందు పారిస్‌లో జరిగిన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సమ్మిట్‌లో మాక్రాన్‌తో కలిసి సదస్సుకు మోద అధ్యక్షత వహించారు. ఫ్రాన్స్

..మిగతా 2లో



వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో
## ఒంటరి పోరాటమే

బెంగాల్లో వరుసగా నాలుగోసారి విజయం సాధిస్తాం
మమతా బెనర్జీ ఆసక్తికర వ్యాఖ్యలు

కోల్‌కతా, ఫిబ్రవరి 12 (ప్రభాత ఉదయం): రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో తృణమూల్ ఒంటరి పోరాటంచేస్తుందని ఆ పార్టీ అధినేత్రి మమతా బెనర్జీ స్పష్టం చేశారు. పశ్చిమ బెంగాల్‌లో 2026 ఏప్రిల్-మే నెలల్లో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో అధికార తృణమూల్ కాంగ్రెస్ ఒంటరిగానే పోటీ చేస్తుందని ముఖ్యమంత్రి మమతా బెనర్జీ పార్టీ శాసనసభాపక్ష సమావేశంలో ప్రకటించారు. పార్టీ అధికార పత్రిక జాగో బంగ్లా ఈ విషయం

..మిగతా 2లో

తెలంగాణలో మళ్లీ మొదలవనున్న
# కులగణన సర్వే

కులగణన సర్వేలో పాల్గొనని వారి కోసం మరోసారి అవకాశం
ఈ నెల 16 నుంచి 28 వరకు వివరాలు ఇవ్వడానికి అవకాశం



హైదరాబాద్, ఫిబ్రవరి 12 (ప్రభాత ఉదయం): తెలంగాణ రాష్ట్రంలో కులగణన సర్వేలో పాల్గొనని వారి కోసం మరోసారి అవకాశం కల్పిస్తున్నట్లు భట్టి విక్రమార్క తెలిపారు. ఫిబ్రవరి 16 నుంచి 28 వరకు వివరాలు ఇవ్వాలని ఆయన ప్రజలకు సూచించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే విషయంలో మార్చిలో కేబినెట్‌లో తీర్మానం పెట్టనున్నట్లు వెల్లడించారు. బీసీల రిజర్వేషన్లు చట్టబద్ధం! : శాసనసభలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకు సంబంధించిన బిల్లు ఆమోదంతో చట్టబద్ధం చేయాలని నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు. కులగణన బిల్లును కేంద్ర ప్రభుత్వానికి పంపి, ఒత్తిడి తెచ్చి పార్లమెంటులో ఆమోదానికి కృషిచేస్తామని ఈ సందర్భంగా తెలిపారు. ఓబీసీల రిజర్వేషన్ల కోసం వివిధ పార్టీల నాయకుల అభిప్రాయాలను తీసుకుని, రిజర్వేషన్లపై కలిసి వచ్చే పార్టీలను కలుపుకుని పోతామని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. 50 శాతంపైగా ఉన్నవారికి న్యాయం చేస్తాం : స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం

..మిగతా 2లో



సనాతనధర్మ పరిరక్షణ యాత్రలో
## పవన్ కళ్యాణ్

కేరళలో అగస్త్యమహర్షి ఆలయ సందర్శన 2

## 2008 డీఎస్సీ అభ్యర్థులకు కొలువులు

సెకండరీ గ్రేడ్ టీచర్లు (ఎస్‌జీటీ)లుగా రెండు, మూడు రోజుల్లో నియామకం
నెలకు రూ.నెలకు రూ.31,030 చొప్పున చెల్లించనున్న సర్కారు



హైదరాబాద్, ఫిబ్రవరి 12 (ప్రభాత ఉదయం): తెలంగాణ రాష్ట్రంలో ఉన్న డీఎస్సీ 2008లో నష్టపోయిన బాధితులకు మరోవారంలో కొలువులు దక్కనున్నాయి. గతంలోనే ఈ మేరకు ప్రకటన ఇచ్చినప్పటికీ దానిని రేవంత్ సర్కార్ నిలబెట్టుకోలేదు. దీంతో మరోమారు డీఎస్సీ బాధితులకు న్యాయం చేసేందుకు ప్రభుత్వం ముందుకొచ్చింది. అయితే ఈసారైనా ప్రభుత్వం మాటమీద నిలబడుతుందో.. లేదో.. అన్నది వేచిచూడాల్సిందే. అసలు సంగతేమంటే.. డీఎస్సీ-2008లో నష్టపోయిన మొత్తం 1399 మంది అభ్యర్థులకు విద్యాశాఖ వారం రోజుల్లో కాంట్రాక్టు విధానంలో ఉపాధ్యాయ ఉద్యోగాలు ఇవ్వనున్నట్లు ప్రకటించింది. వారందరినీ సెకండరీ గ్రేడ్ టీచర్లు

..మిగతా 2లో

## నోటాను కల్పిత అభ్యర్థిగా ప్రతిపాదించిన ఇసి

తీవ్రంగా వ్యతిరేకించిన రాజకీయ పార్టీలు
ఏకగ్రీవాల పేరుతో దందాలను అరికట్టాలన్న ఇసి
రాజకీయ పార్టీలతో భేటీఓ కుదరని ఏకాభిప్రాయం



హైదరాబాద్, ఫిబ్రవరి 12 (ప్రభాత ఉదయం): స్థానిక సంస్థల ఎన్నికల్లో నోటాను కల్పిత అభ్యర్థిగా పెట్టాలా వద్ద అనే అంశం రాజకీయ పార్టీల్లో మిశ్రమ స్పందన వ్యక్తం అయింది. కాంగ్రెస్ పార్టీ ఈ పద్ధతిని వ్యతిరేకించగా బిఆర్ఎస్ పార్టీ స్వాగతించింది. బీజేపీ మాత్రం రాష్ట్ర ఎన్నికల సంఘంకి ఆ అధికారం లేదని.. రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాల్సి ఉందని చెప్పింది. సిపిఎం నోటా ఉ ండాలని.. కానీ అభ్యర్థిగా గుర్తించొద్దని స్పష్టం చేసింది. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ లతో రాష్ట్ర ఎన్నికల సంఘం భేటీ అయింది. ట్రయల్ ప్రాతిపదికన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో నోటా ను కూడా ఒక కల్పిత అభ్యర్థిగా పెట్టాల వద్దా అనే అంశం రాజకీయ పార్టీల అభిప్రాయం తీసుకుంది. రాజకీయ పార్టీల ముందు రాష్ట్ర ఎన్నికల కమిషన్ ప్రతిపాదనలు పెట్టింది. ఎన్నికల

..మిగతా 2లో



## సమాచార హక్కు చట్టం సాధన కమిటీ మండల అధ్యక్షులుగా ఎం.హనుమంతు

గద్వాల ప్రతినిధి, ఫిబ్రవరి 12(ప్రభాత ఉదయం) సమాచార హక్కు చట్టం సాధన కమిటీ కేటిదొడ్డి మండల అధ్యక్షులుగా ఎం.హనుమంతు నియమిస్తూ ఆ కమిటి జాతీయ అధ్యక్షులు చంటి ముదిరాజ్ నియామక పత్రాన్ని జారీ చేశారు. ఈ మేరకు జిల్లా ప్రధాన కార్యదర్శి ఈడిగ మహేష్ గౌడ్ బుధవారం కేటిదొడ్డి మండలాధ్యక్షుడిగా ఎం.హనుమంతు నియమిస్తు పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మండలాధ్యక్షులు హనుమంతు మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో కేటి దొడ్డి మండల అధ్యక్షులుగా నియమించిన జాతీయ అధ్యక్షులు చంటి ముదిరాజ్ కు,రాష్ట్ర అధ్యక్షురాలు సూర స్రవంతి,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లం వెంకటేశం కు కృతజ్ఞతలు తెలిపారు. నియమ నిబంధనలకు అనుగుణంగా పనిచేస్తూ ప్రభుత్వ కార్యాలయాల్లో అవినీతి బయటకు తీస్తూ సమాచార హక్కు చట్టం గురించి పౌరులకు, విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడానికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో కమిటి సహాయకులు పరుశరాం పాల్గొన్నారు.

## బర్డ్ ఫ్లూ నేపథ్యంలో కర్ణాటక-తెలంగాణ సరిహద్దు ప్రాంతంలో తనిఖీలు

గద్వాల జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి12(ప్రభాత ఉదయం)బర్డ్ ఫ్లూ ఎఫెక్ట్ తో తెలంగాణ ప్రభుత్వం అప్రమత్తమైంది. కర్ణాటక - తెలంగాణ సరిహద్దు ప్రాంతంలో తనిఖీలు ముమ్మరం చేశారు. గద్వాల జిల్లా కేటిదొడ్డి మండలం నందిన్నె చెక్ పోస్టు వద్ద వెటర్నరీ అధికారి డాక్టర్ నవీన్ చంద్ర, ఎక్సైజ్ కానిస్టే బుల్ జగదీష్ సంయుక్తంగా తనిఖీలు చేపట్టగా కర్ణాటక నుంచి సరఫరా అయ్యే కోళ్లకు సంబంధించి వాహనాలను తనిఖీ చేసి వాటిని తెలంగాణలోకి రాకుండా జాగ్రత్తలు చేపట్టారు.



## నోటాను కల్పిత అభ్యర్థిగా ప్రతిపాదించిన ఇసి

మొదటి పేజీ తరువాయి...

ఫలితాలను ప్రకటించేటప్పుడు నోటాను 'కల్పిత ఎన్నికల అభ్యర్థి'గా పరిగణించడం, పోటీ చేస్తున్న అభ్యర్థి , 'కల్పిత ఎన్నికల అభ్యర్థి' అంటే నోటా అత్యధిక సంఖ్యలో సమాన ఓట్లను పొందినట్లయితే, పోటీ చేస్తున్న అభ్యర్థి ఎన్నికైనట్లు ప్రకటించడం. ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులందరూ వ్యక్తిగతంగా 'కల్పిత ఎన్నికల అభ్యర్థి' అంటే నోటా కంటే తక్కువ ఓట్లు పొందినట్లయితే, పోటీ చేస్తున్న అభ్యర్థులలో ఎవరూ ఎన్నికైనట్లు ప్రకటించబడరు. ఎవరు ఎన్నిక కానట్లు అయితే, ఆ స్థానానికి తిరిగి ఎన్నిక నిర్వహించబడుతుంది. నోటా కంటే తక్కువ ఓట్లు పొందిన పోటీ చేస్తున్న అభ్యర్థులందరూ తిరిగి ఎన్నికల్లో పోటీ చేయడానికి అర్హులు కారు? తిరిగి ఎన్నికలో, నోటాకు మళ్లీ అత్యధిక ఓట్లు వస్తే, తదుపరి ఎన్నికలు నిర్వహించబడవు, అత్యధిక ఓట్లు ఉన్న పోటీ చేస్తున్న అభ్యర్థి ఎన్నికైనట్లు ప్రకటించబడుతుంది. ఈ ప్రతిపాదనలు పై రాజకీయ పార్టీ లు భిన్న అభిప్రాయాలను వెలిబుచ్చాయి. కాంగ్రెస్ పార్టీ కల్పిత అభ్యర్థిగా పరిగణించడాన్ని వ్యతిరేకించింది? నోటా ఎక్కువ ఓట్లు వచ్చి ఎన్నికలు మళ్ళీ నిర్వహించాలని అంటే అటు ప్రభుత్వానికి, ఇటు అభ్యర్థులకు ఖర్చు పెరుగుతుందని ఆ పార్టీ నేతలు అన్నారు. ఏకగ్రీవానికి బెదిరింపులు, బలప్రదర్శన చేసే అవకాశం ఉందనీ ఆ పార్టీ పేర్కొంది. సుప్రీంకోర్టు లో కేసు ఉందని మా అభిప్రాయం ఇప్పుడే చెప్పలేమని బీజేపీ అంది. స్టేట్ ఎలక్షన్ కమిషన్ కు ఈ విషయంపై నిర్ణయం తీసుకునే అవకాశం లేదనీ పంచాయతీ ఎన్నికలు ఎలా నిర్వహించాలనే నిర్ణయం తీసుకోవాల్సింది ప్రభుత్వం అని స్పష్టం చేసింది. నోటా తో ఎన్నిక ఉండాలని సుప్రీంకోర్టు ఇప్పటికే చెప్పింది. నోట ఉండాలని అయితే అభ్యర్థి కంటే నోటాకు ఎక్కువ ఓట్లు వస్తె రీ ఎలక్షన్ కరెక్ట్ కాదనీ సిపిఎం చెప్పింది?.తమ అభిప్రాయాన్ని రెండు రోజుల్లో చెప్తామని టిటీడీపీ చెప్పగా సింగల్ కాండిడేట్ ఉన్నా నోటా ఉండాలన్న జనసేన పార్టీ.. చెప్పింది. రాష్ట్రంలో సర్పంచ్ పదవుల వేలంను అరికట్టడానికి కల్పిత అభ్యర్థి నిర్ణయం అని రాష్ట్ర ఎన్నికల సంఘం అంటుంది. ఇప్పటికే మహారాష్ట్ర, హర్యానా రాష్ట్రాలు కల్పిత అభ్యర్థి విధానం ను అవలంభిస్తున్నాయని ఎన్నికల సంఘం రాజకీయ పార్టీ ల ముందు పెట్టింది.

## ఫ్రాన్స్‌లో యుద్ధవీరులకు మోడీ నివాళి

మొదటి పేజీ తరువాయి...

అధ్యక్షుడు ఇచ్చిన విందులో పాల్గొన్నారు. ఫ్రాన్స్ పర్యటన అనంతరం ప్రధాని అమెరికా పర్యటనకు బయలుదేరుతున్నారు. రెండో దఫా అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ పగ్గాలు చేపట్టిన తర్వాత ఆదేశంలో మోదీ పర్యటించనుండటం ఇదే ప్రథమం.

## వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ఒంటరి పోరాటమే

మొదటి పేజీ తరువాయి...

వెల్లడించింది. తమకు ఎవరి మద్దతు అవసరం లేదని కూడా స్పష్టంచేసింది. ఇండియా బ్లాక్‌లోని కాంగ్రెస్, తదితర పార్టీలతో పొత్తు లేకుండా టీఎంసీ ఒక్కటే మూడిరట రెండు వంతుల మెజారిటీతో గెలిచి బెంగాల్‌లో వరుసగా నాలుగోసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని మమత ధీమా ప్రకటించారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్, ఆమ్ ఆద్మీ పార్టీలు వేర్వేరుగా పోటీచేయడం వల్ల ఓట్లు చీలి భాజపా గెలవడంతో అందరికీ భయం పట్టుకున్నందునే తృణమూల్ ఇలాంటి అనవసర వ్యాఖ్యలు చేస్తోందని పశ్చిమ బెంగాల్ కాంగ్రెస్ పార్టీ వ్యాఖ్యానించింది. మరోవైపు దిల్లీలో ఉచితాలు పంచినా ఆప్ ఓడిపోయినట్లే బెంగాల్‌లో కూడా టీఎంసీ పరాజయం పాలవుతుందని రాష్ట్ర భాజపా నాయకులు హెచ్చరిస్తున్నారు. కాంగ్రెస్ వెన్నుపోటు వల్లే దిల్లీలో ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) ఓడిపోయిందని, ప్రతిపక్ష ఇండియా కూటమిలో కొనసాగే హక్కు కాంగ్రెస్‌కు లేదని టీఎంసీ లోక్ సభ సభ్యుడు కీర్తి ఆజాద్ దిల్లీలో విమర్శించారు. కాంగ్రెస్ మునిగిపోతున్న పడవ అయినా అది మిత్రపక్షాలను వెన్నుపోటు పొడుస్తూనే ఉందని వ్యాఖ్యానించారు. భాజపా ఇతర పార్టీలతో కలసి రాష్ట్రాల్లో అధికారంలోకి వచ్చిందనే వాస్తవాన్ని కాంగ్రెస్ గ్రహించడం లేదన్నారు. కాంగ్రెస్‌కు దురహంకారం ఎక్కువని, ఇండియా కూటమికి మమతా బెనర్జీయే నాయకత్వం వహించాలని ఆజాద్ పేర్కొన్నారు. మరోవైపు ఇండియా కూటమి లోక్‌సభ ఎన్నికల్లో భాజపాను ఓడిరచడానికి ఏర్పడిరదని, రాష్ట్రాల్లో కూటమి కట్టే విషయమై విడిగా చర్చిస్తామని కాంగ్రెస్ నాయకుడు ఉజ్వల్ రమణ్ సింగ్ వివరించారు. దిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌తో పొత్తుకు ఆప్ నిరాకరించడం వల్లనే విడిగా పోటీచేశామని కాంగ్రెస్ తెలిపింది.

# స్థానిక ఎన్నికలు మరింత ఆలస్యం

మొదటి పేజీ తరువాయి...

అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ మేరకు బీసీ రిజర్వేషన్లపై క్లారిటీ వచ్చిన వెంటనే షెడ్యూల్ రిలీజయ్యే అవకాశం ఉంది. 42శాతం సీట్లు ఇవ్వడానికి సుప్రీంకోర్టు తీర్పులు అడ్డొస్తున్న నేపథ్యంలో పాత పద్ధతినే అమలు చేస్తారని తెలుస్తోంది. ఎస్సీ, ఎస్టీ, బీసీల రిజర్వేషన్లు యాభైశాతం ఉండేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు సమాచారం. అంతకన్నా ఎక్కువ సీట్లు కేటాయించాలంటే రాజ్యాంగ సవరణ జరగాల్సి ఉంటుంది. కేంద్ర ప్రభుత్వం ఉభయ సభలను సమావేశపర్చి రాజ్యాంగ సవరణ బిల్లును ప్రవేశపెట్టాల్సి ఉంటుంది. ఈ తరుణంలో అది సాధ్యం కాదని భావిస్తున్న కాంగ్రెస్ పార్టీ.. ఒక అడుగు ముందుకు వేసింది. తమ పార్టీ 42శాతం సీట్లను బీసీలకు కేటాయిస్తుందని సీఎం రేవంత్ రెడ్డి, పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ప్రకటించారు. స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధమవుతున్న కాంగ్రెస్ ఇటీవలే రైతు భరోసా మొత్తాన్ని కర్షకుల ఖాతాల్లో జమ చేసింది. బీసీ కులగణన చేపట్టి 56 శాతం వెనుకబడిన వర్గాల వారున్నారని తేల్చింది. వారికి రాజ్యాంగబద్ధంగా రిజర్వేషన్లు కల్పించేందుకు అడ్డంకులున్న దృష్ట్యా పార్టీగా ప్రకటిస్తామని వివరించింది. ముందుగా పార్టీ గుర్తుతో సంబంధం లేకుండా జరిగే సర్పంచ్ ఎన్నికలు నిర్వహించాలని భావిస్తోంది. ఏక గ్రీవాలు అధికంగా చేయడం ద్వారా మెజార్టీ పంచాయతీలను హస్తగతం చేసుకోవాలని భావించింది.
ఈసీ నోటా అంశాన్ని తెరమీదకు తేవడంతో కొంత ఇబ్బంది పడ్డ కాంగ్రెస్.. ఇవాళ నిర్వహించిన ఆల్ పార్టీ మీటింగ్ లో ఒకే అభ్యర్థి బరిలో ఉంటే నోటాతో పోటీ పెట్టే అంశాన్ని వ్యతిరేకించింది. గెలిచిన సర్పంచులు.. అభివృద్ధి కోసం తమ పార్టీలో చేరుతారని భావిస్తోంది. వారిని చేర్చుకొని వాళ్ల అండతో ఎంపీటీసీ ఎన్నికలకు వెళ్లేందుకు సిద్ధమయ్యే అవకాశ ఉంది. ఇలా చేయడం ద్వారా మెజార్టీ మండలాల్లో పాగా వేయొచ్చన్నది కాంగ్రెస్ వ్యూహంగా కనిపిస్తోంది. సుప్రీంకోర్టు తీర్పులు అడ్డొస్తున్న నేపథ్యంలో న్యాయపరమైన చిక్కులు రాకుండా షెడ్యూల్ విడుదల చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. ఇందుకోసం బీసీలకు కొంచం తక్కువ 23 శాతం సీట్లను కేటాయించనుంది. అదే విధంగా ఎస్సీ, ఎస్టీలకు 28శాతం స్థానాలను కేటాయించే అవకాశం ఉందని సమాచారం. దీనిపై న్యాయ సమీక్ష జరిగిన తర్వాత ఎలాంటి ఆటంకాలు రావని నిర్ధారించుకున్న మీదటే షెడ్యూల్ విడుదల చేసే అవకాశం ఉంది.

# తెలంగాణలో మళ్లీ మొదలవనున్న కులగణన సర్వే

మొదటి పేజీ తరువాయి...

రిజర్వేషన్లు కల్పించడం ప్రభుత్వ లక్ష్యమని భట్టి వెల్లడించారు. దశాబ్దాల ఓబీసీల కలలను నిజం చేసేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. రిజర్వేషన్లపై రాజకీయపరంగా కుట్రలు చేస్తే తిప్పికొడతామని, రాజకీయ లబ్ధి పక్కన పెట్టి మద్దతు పలకాలని కోరుతున్నట్లు చెప్పారు. జనాభాలో 50 శాతానికిపైగా ఉన్నవారికి న్యాయం చేయాలనేది తమ ఆలోచనని, లక్ష్యాలు చేరడానికి భారం మోయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు.

"కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు ఈ కులగణన లెక్కలను మార్చి మొదటి వారంలో క్యాబినెట్‌లో పెట్టి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కల్పించడానికి తీర్మానం చేస్తాం. బిల్లును శాసన సభలో పాస్ చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపుతాం. అలాగే బిల్లుపై పార్లమెంట్‌లో కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చి ఆమోదం పొందటం కోసం ప్రయత్నం చేస్తాం. బలహీన వర్గాలకు చట్టబద్ధంగా రిజర్వేషన్లను కల్పించడానికి ఈ నిర్ణయం తీసుకున్నాం" -భట్టి విక్రమార్క, ఉపముఖ్యమంత్రి

కేసీఆర్, కేటీఆర్ కావాలనే సహకరించలేదు : కులగణన సర్వేలో పాల్గొనని వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రజలకు సూచించారు. రాష్ట్ర జనాభా లెక్కల్లో వచ్చేలా చూసుకోవాలని అన్నారు. రాష్ట్రంలో కులగణన సర్వే శాస్త్రీయంగా జరిగిందని మరోసారి తెలిపారు. కులగణన సర్వే చేసి లెక్కలు శాసనసభలో ప్రవేశపెట్టామని, కులగణన సర్వేలో 3.1 శాతం మంది పాల్గొనలేదని, కొందరు ఉద్దేశపూర్వకంగానే లెక్కలు ఇవ్వడానికి ముందుకు రాలేదని వెల్లడించారు. కేసీఆర్, కేటీఆర్ వంటి వారు ఉద్దేశపూర్వకంగానే సర్వేకు సహకరించలేదని భట్టి మీడియాకు తెలిపారు.



వాయిదా పడనున్న స్థానిక ఎన్నికలు: మరోసారి కులగణన జరగనున్న కారణంగా స్థానిక ఎన్నికలు వాయిదా పడే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. కులగణన సర్వే చేయాలన్న ప్రభుత్వ నిర్ణయంతో స్థానిక ఎన్నికలు ఆలస్యం కానున్నాయి. స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. రిజర్వేషన్ల బిల్లు ఆమోదం పొందాక ఎన్నికలను నిర్వహించే అవకాశం ఉంది.



వి విశాల్



భూక్యా నితిన్ నాయక్




రమావత్ పవన్ కళ్యాణ్



రమావత్ అరుణ్



పి.శశి కిరణ్



భనావత్ తరుణ్



భూక్యా రాజ్ కుమార్

## జేఈఈ మెయిన్స్‌లో రాజేంద్రనగర్ గిరిజన ఐఐటీ స్టడీ సెంటర్ విద్యార్థుల ప్రతిభ

బుద్వేల్, ఫిబ్రవరి12(ప్రభాత ఉదయం): జేఈఈ మెయిన్స్ ఫలితాలలో రాజేంద్రనగర్ లోని తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ ఐఐటీ స్టడీ సెంటర్ విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. మంగళవారం వెలువడిన ఫలితాలలో ఏడుగురు విద్యార్థులు 90శాతానికి పైగా పర్సంటైల్ సాదించారు. 18 మం ది విద్యార్థులు 80శాతం పర్సంటైల్ సాదించారు. వీరిని కళాశాల ప్రధానాచార్యులు విజయరామిరెడ్డి, ఉప ప్రధానాచార్యులు విజయేందర్ రెడ్డి అభినందించారు. రాజేంద్రనగర్ గిరిజన ఐఐటీ స్టడీ సెంటర్ కు చెందిన వి.విశాల్ కు 96 పర్సంటైల్, బూక్యా నితిన్ నాయక్ కు 95 పర్సంటైల్, రమావత్ పవన్ కళ్యాన్ కు 93 పర్సంటైల్, పుల్సం శశికిరణ్ కు 92 పర్సంటైల్, రమావత్ అరుణ్ కు 92 పర్సంటైల్, బనావత్ తరుణ్ కు 91 పర్సంటైల్, బూక్యా రాజ్ కుమార్ కు 90 పర్సంటైల్ లు వచ్చాయి. విద్యార్థుల విజయానికి తెలంగాణ గిరిజన గురుకులాల సంక్షేమ శాఖ కార్యదర్శి సీతామహలక్ష్మీ, సహయ కార్యదర్శి పి.మాధవిదేవి. వెంకన్న, ఎం.శ్రీనివాస్ రెడ్డి ల సహకారం మరువలేనిదన్నారు.

## సనాతనధర్మ పరిరక్షణ యాత్రలో పవన్ కళ్యాణ్

**కొచ్చి, ఫిబ్రవరి 12 (ప్రభాత ఉదయం):** తిరుమల లడ్డూ వివాదంపై డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మరోసారి కీలక వ్యాఖ్యలు చేశారు.. తిరుమల లడ్డూ వివాదం దురదృష్టకరం అని అన్నారు. ప్రస్తుతం సనాతన ధర్మ యాత్రలో ఉన్న పవన్ కళ్యాణ్ విరీడియాతో మాట్లాడుతూ ఈమేరకు కీలక వ్యాఖ్యలు చేశారు. ఆలయాల నుంచి ఎవరూ డబ్బులు ఆశించకూడదని.. కానీ అలా జరగకపోవడం బాధాకరమని అన్నారు. ఘటనకు బాధ్యులైన నిందితులు అరెస్టయ్యారని అన్నారు. తిరుమల కల్తీ నెయ్యి కేసులో ఇటీవల సీబీఐ నలుగురిని అరెస్ట్ చేసిన క్రమంలో పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. సనాతన ధర్మ యాత్రలో భాగంగా బుధవారం కేరళ, తమిళనాడులోని వివిధ పవిత్ర స్థలాలకు పవన్ కళ్యాణ్ తీర్థయాత్ర ప్రారంభించారు. ఈ సందర్భంగా తమిళనాడులోని పవిత్ర స్థలాలకు ఆధ్యాత్మిక యాత్రకు బయలుదేరారు. కొచ్చి అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకున్న ఆయన తన ప్రయాణంలో శ్రీ అగస్త్య మహర్షి ఆలయాన్ని దర్శించుకొని.. ప్రత్యేక పూజలు నిర్వహించారు. తొలుత పవన్ కళ్యాణ్ కేరళ పర్యటనకు వెళ్లారు. సనాతనధర్మ పరిరక్షణలో భాగంగా కేరళ, తమిళనాడు రాష్ట్రాల్లోని పలు ఆలయాలను పవన్ సందర్శించనున్నారు. దీనిలో భాగంగా బుధవారం ఆయన కేరళలోని కొచ్చి సమీపంలో ఉన్న అగస్త్య మహర్షి ఆలయానికి వెళ్లి ప్రత్యేక పూజలు చేశారు. పవన్ కళ్యాణ్ వెంట ఆయన కుమారుడు అకీరానందన్, తితిదే బోర్డు సభ్యుడు ఆనంద్‌సాయి ఉన్నారు. బుధవారం సాయంత్రం తిరువనంతపురంలోని పరశురామ స్వామి ఆలయాన్ని పవన్ సందర్శించనున్నారు. మూడు రోజుల పర్యటనలో అనంత పద్మనాభస్వామి, మధుర విరీనాక్షి, అగస్త్య జీవసమాధి, కుంభేశ్వర, స్వామిమలైయ్, తిరుత్తణి సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయాలకు పవన్ వెళ్లనున్నారు. మూడు రోజుల పాటు కేరళ, తమిళనాడులోని పలు పుణ్య క్షేత్రాలను పవన్ కళ్యాణ్ దర్శించుకోనున్నారు. పవన్ కళ్యాణ్ నడుము నొప్పి బాధపడుతుండడంతో రాష్ట్రం సచివాలయంలో మంత్రులు, ముఖ్య కార్యదర్శులతో సిఎం చంద్రబాబు నాయుడు నిర్వహించిన సమావేశానికి ఆయన రాలేదు. మంత్రి నాదెండ్ల మనోహర్ కలుగ జేసుకొని పవన్ రెండు వారాలుగా తీవ్రమైన నడుము నొప్పితో బాధపడుతున్నారని, అందుకే సమావేశానికి రాలేదని చెప్పారు. రెండు మూడు రోజుల్లో విధులకు హాజరవుతారని వివరణ ఇచ్చారు. వెంటనే చంద్రబాబు స్పందించారు. పవన్‌తో మాట్లాడేందుకు ప్రయత్నించానని, కానీ దొరకలేదని, ఇప్పుడెలా ఉన్నారని బాబు అడిగారు. కాస్త పర్వాలేదని మనోహర్ జవాబిచ్చారు.

## 2008 డీఎస్సీ అభ్యర్థులకు కొలువులు

మొదటి పేజీ తరువాయి...

(ఎస్‌జీటీ)లుగా నియమిస్తూ ఒకట్రెండు రోజుల్లో ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయనుంది. ఉమ్మడి ఏపీలో అప్పట్లో చివరి నిమిషంలో తీసుకున్న నిర్ణయంతో ఉత్తమ మార్కులు సాధించినా.. మెరిట్ జాబితాలో ఉన్నప్పటికీ బీఈడీ అభ్యర్థులు ఉద్యోగాలకు దూరమయ్యారు. దీంతో అప్పటి నుంచి తమకు న్యాయం చేయాలని వారంతా సర్కార్‌తో పోరాడుతూనే ఉన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే న్యాయం చేస్తామని అసెంబ్లీ ఎన్నికలకు ముందు రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చిన సంగతి తెలిసిందే. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం వారందరికీ కాంట్రాక్టు విధానంలో ఎస్జీటీ ఉద్యోగాలను మినిమం టైమ్ స్కేల్ కింద ఇవ్వాలని 2024 సెప్టెంబరు 24న నిర్ణయం తీసుకుంది. 2008 డీఎస్సీలో నష్టపోయిన వారిలో 2,367 మంది అభ్యర్థులు ఉన్నట్లు పాఠశాల విద్యాశాఖ లెక్కలు తీసింది. ఆ మేరకు వారందరికీ ధ్రువపత్రాల పరిశీలన కూడా చేశారు. రేవంత్ సర్కార్ ఆదేశాల మేరకు వీరందరికి కాంట్రాక్టు విధానంలో ఉపాధ్యాయ ఉద్యోగాలిచ్చేందుకు అధికారులు కూడా ఏర్పాట్లు చేశారు. మరో వారం రోజుల్లో వారికి నియామకపత్రాలు అందజేస్తామని పాఠశాల విద్యాశాఖ సంచాలకుడు గత ఏడాది నవంబర్‌లో ఈవీ నరసింహారెడ్డి ప్రకటించారు కూడా. వీరికి వేతనం కింద నెలకు రూ.31,030 చొప్పున చెల్లించనున్నట్లు తెలిపారు. కానీ ఆ తర్వాత అతీగతీ లేకుండా పోయింది. మళ్లీ దాదాపు రెండు నెలల తర్వాత ఆ ప్రస్తావన మళ్లీ తెరపైకి వచ్చింది. తాజాగా డీఎస్సీ బాధితులందరి ధ్రువపత్రాలను అప్‌లోడ్ చేయాలని, కాంట్రాక్టు విధానంలో సెకండరీ గ్రేడ్ టీచర్ (ఎస్‌జీటీ)గా పని చేస్తామంటూ ధ్రువీకరించాలని విద్యాశాఖ కోరింది. ఇందుకు 1382 మంది అంగీకరించారు. నియామక పత్రాల అందజేతకు సీఎం రేవంత్‌రెడ్డి నెల రోజుల క్రితమే ఆమోదం తెలిపారు. అయితే కొందరు హైకోర్టును ఆశ్రయించగా.. ఉద్యోగాలు ఇవ్వడంపై జాప్యం నెలకొంది. తాజాగా హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేయడంతో ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చేందుకు ఎట్టకేలకు సిద్ధమైంది.

## బిసిలను అణచాలని చూస్తే ఊరుకోం

### బిసి లెక్కలన్నీ తప్పుల తడకలే

### మేధోమధన సదస్సులో తీన్మార్ మల్లన్న ఘాటు వ్యాఖ్యలు

**హైదరాబాద్, ఫిబ్రవరి 12 (ప్రభాత ఉదయం):** ఎవరైనా బీసీ జాతుల గొంతు విరీద కాలు పెడతామని అంటే ఊరుకోం బిడ్డా.. విరీ అంతు చూస్తామని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ఘాటు వ్యాఖ్యలు చేశారు. బంజారాహిల్స్ కళింగభవన్‌లో తెలంగాణ ప్రభుత్వ కులగణన సర్వే రిజర్వేషన్ల పూర్వాపరాలు, సమస్యలు, ఆందోళనకర అంశాలు, పరిష్కార మార్గాలు అంశంపై బుధవారం మేధోమధన సదస్సు నిర్వహించారు. -పీపుల్స్ కమిటీ ఆన్ క్యాస్ట్ సెన్సెస్ అల్ ఇండియా బ్యాక్ వర్డ్ క్లాసెస్ ఫెడరేషన్, తెలంగాణ బ్యాక్ వర్డ్ క్లాస్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సదస్సుకు తీన్మార్ మల్లన్న హాజరై ప్రసంగించారు. మనం ఇప్పటి వరకు కులగణనలోని లోపాలను సమాజం ముందు పెట్టినం.. ప్రభుత్వం చేసిన బీసీ లెక్కలు తప్పు అనడానికి అనేక విధాలుగా ప్రజల ముందు ఉంచామన్నారు. ప్రభుత్వం బీసీ లెక్కల తప్పిదాలను ఎప్పుడు సరిచేస్తదో చెప్పాలని డిమాండ్ చేశారు. బీసీల ఆర్థిక పరమైన లెక్కలు కూడా బయటికి రావాలని.. 2 లక్షల 91 వేల కోట్ల బడ్జెట్‌లో బీసీలకు సగం రావాల్సిందేనన్నారు.

# చైతన్య రూరల్ డెవలప్మెంట్ సోషల్ సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం


ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న సామ్ గుంటి తదితరులు


కళ్ళ పరిశీలన..


మందులను పంపిణీ చేస్తు....


కళ్లద్దాలు పెట్టి.....

బుద్వేల్, ఫిబ్రవరి12(ప్రభాత ఉదయం) : వైద్యం ఎంతో భారంగా మారిన ప్రస్తుత పరిస్థితులలో ఆర్థికంగా వెనుకబడిన సామాన్య ప్రజలను దృష్టిలో పెట్టుకుని ఉచిత వైద్య శిభిరాలను నిర్వహిం చడం అభినందనీయమని ప్రముఖ అంతర్జాతీయ ఇంద్రజాల ప్రదర్శకులు సామ్ గుంటి అన్నారు. చైతన్య రూరల్ డెవలప్మెంట్ సోషల్ సర్వీస్ సోసైటీ ఆధ్వర్యంలో రాజేంద్రనగర్ సర్కిల్ ఉప్పర్పల్లిలోని గుడ్ లైఫ్ మినిస్ట్రీస్ ఆవరణలో బుధవారం ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. జనరల్ చెక్ అఫ్ తో పాటు, కంటీ పరీక్షలను నిర్వహించి వారికి కళ్లద్దాలు పం పిణీ చేయడం, బీపీ, షుగర్ పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేయడం, మోకాళ్ల నొప్పులు, నడుము నొప్పులకు మందులను ఇవ్వడం, బలం కోసం వివిధ రకాల మందులను ఉచితంగా అందజేసిన చైతన్య రూరల్ డెవలప్మెంట్ సోషల్ సర్వీస్ సోసైటీ నిర్వాహకులను ఆయన అభినందించారు. చైతన్య రూరల్ డెవలప్మెంట్ సొసైటీ మాదిరిగానే సమాజంలో ఆర్థికంగా ఉన్న ప్రతి ఒక్కరు ముందుకు వచ్చి సామాజిక సేవా కార్యక్రమాలలో ముందుండి పనిచేయాలన్నారు. మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉందన్నారు. ఆహార విషయాలలో జాగ్రత్తలు తీసుకోవడంతో పాటు ఆరోగ్య నియమాలు పాటిస్తు ముందుకు సాగినప్పుడు అనారోగ్య సమస్యలు దరిచేరవన్నారు. ప్రతి రోజు వ్యాయమం, మార్నింగ్ వాకింగ్ లాంటి వి చేయడం ద్వారా ఆరోగ్యవంతంగా ఉండగలుగుతామన్నారు. కార్యక్రమ నిర్వాహకులు, చైతన్య రూరల్ డెవలప్మెంట్ సోషల్ సర్వీస్ సోసైటీ డైరెక్టర్ శామ్ బాబు మాట్లాడుతూ, తెలుగు రాష్ట్రాలలో పేద, మధ్య తరగతి ప్రజలకు ఉపయోగపడేరీతిలో వైద్య శిభిరాలను, సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తు వస్తున్నామన్నారు. కర్నూల్ జిల్లా కేంద్రంగా తమ సంస్థ విద్యా, వైద్య రంగాలలో అనేక సేవా కార్యక్రమాలను ఉచితంగా చేస్తున్నామన్నారు. ఉప్పర్ పల్లి , వాంబేకాలనీ, హైదర్ గూడ , రాజేంద్రనగర్, బుద్వేల్, గగన్ పహడ్, సులేమాన్ నగర్, శ్రీరాంనగర్. చింతల్ మెట్ ప్రాంతాలకు చెందిన 405 మంది వరకు ఈ ఉచిత వైద్య శిభిరంలో పాల్గొన్నారన్నారు. వారిలో 224 మందికి కళ్ల అద్దాలను వారం రోజులలో ఇవ్వడానికి కృషి చేస్తున్నామన్నారు. ప్రజలకు సేవచేయడం అంటే దేవునికి సేవ చేయడమేనని, అటువంటి అవకాశం ఆ భగవంతుడు తమకు కల్పించడం సంతోషకరమని క్యాంపు కన్వీనర్స్ లూక్ సన్, ప్రభాకర్, వినోద్ లు తెలిపారు. వైద్య శిబిరం ప్రారంభోత్సవంలో రాజేంద్రనగర్ మండల పాస్టర్స్ ఫెలోషిప్ గవర్నింగ్ బాడీ సభ్యులు రెవరెండ్ పి.స్వర్ణకుమార్. రాజేంద్రనగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అద్యక్షుడు బొక్క ప్రభాకర్ రెడ్డి , సీనియర్ నాయకులు పలుగుచెరువు మహేశ్, రగడంపల్లి శ్రావణ్. అనుముల జాన్ పాల్, , సాయి మల్లిక్, విశ్రాంత పోలీసు అధికారి గోల్కొండ యాదయ్య, కాంగ్రెస్ యువ నాయకుడు భరత్ తదితరులు పాల్గొన్నారు.


వైద్య శిబిరంలో ప్రజలు


సమ్మక్క సారలమ్మ ను దర్శించుకున్న ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్


## రాజేంద్రనగర్‌లో ఘనంగా సమ్మక్క సారాలమ్మ జాతర

బుద్వేల్, ఫిబ్రవరి12(ప్రభాత ఉదయం): రాజేంద్రనగర్ మానసహిల్స్ లోని సమ్మక్క సారలమ్మ దేవాలయంలో బుధవారం ఎదురు వున్నమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. సమ్మక్క సారలమ్మలను గద్దెల మీద కూర్చోబెట్టి పూజలు చేశారు. బెల్లం తో అమ్మవార్లకు తులా భారం వేశారు. శివసత్తుల పూనకాలు, పోతురాజుల విన్యాసాలతో గుడి క్రింది భాగం నుంచి ఊరేగిం పుగా వచ్చి అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. కుంకుమ భరణీలతో అమ్మవార్లను కొలిచారు. భక్తులకు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ నిర్వాహకులు నీరుడు శ్రీరాములు మదిరాజ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ పూజా కార్యక్రమాలలో రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టీ. ప్రకాశ్ గౌడ్ హాజరై అమ్మవార్లను దర్శించుకున్నారు. పూజా కార్యక్రమంలో మైలార్ దేవుపల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి , బండ్లగూడ మున్సిపల్ కార్పోరేషన్ మాజీ మేయర్ మహేందర్ గౌడ్, మాజీ కార్పోరేటర్లు గోకరి శ్రీలత, గోకరి సురేశ్, నాగరాజు, బొక్క- ప్రభాకర్ రెడ్డి , రగడంపల్లి శ్రావణ్, కరణం రఘుముదిరాజ్, పచ్చ శ్రీనివాసులు, రమేశ్ తదితరులు పాల్గొన్నారు. పూజా కార్యక్రమాలను చంద్రకుమార్ పూజారి అద్వర్యంలో నిర్వహించగా, పూజలలో నిర్వాహకుల కుటుంబ సభ్యులు నీరుడు యాదగిరి ముదిరాజ్, ఆంజనేయులు, పవన్ సాయి.హరిక్రిష్ణ, శ్రావన్ కుమార్ పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలసిన రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్


ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలసిన ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్

బుద్వేల్, ఫిబ్రవరి12(ప్రభాత ఉదయం): రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాశ్ గౌడ్ బుధవారం ఉదయం ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డిని ఆయన నివాసం లో కలిశారు. మైలార్దేవుపల్లి పల్లెచెరువు నుంచి దుర్గానగర్ వరకు ప్లై ఓవర్ నిర్మాణానికి నిధులు కేటాయించాలని కోరారు. గత ప్రభుత్వ హయాంలో మైలార్దేవుపల్లి పల్లెచెరువు నుంచి దుర్గానగర్ చౌరస్తా వరకు పై ఓవర్ నిర్మాణం, ఆరాంఘర్ చౌరస్తాలో రెండు రోడ్డు అండర్ బ్రిడ్జీల నిర్మాణాలకు రూ. 259 కోట్లను కేటాయించిందన్నారు. నిధులు మాత్రం మంజూరు చేయలేదని తెలిపారు. ఈ ప్రాంతంలో ట్రాపిక్ తీవ్రంగా ఉందని, వాహనదారులు. ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. సమస్య పరిష్కారానికి గతంలో కేటాయించిన నిధులను మంజూరు చేయాలని ముఖ్యమంత్రిని కోరినట్లు ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ తెలిపారు. దానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించారని, త్వరలోనే నిధులు విడుదల చేస్తానని హామీ ఇచ్చారని -ప్రకాశ్ గౌడ్ తెలిపారు.



ఉప్పర్‌పల్లిలోని శ్రీ వేంకటేశ్వర స్వామీ దేవాలయం.. దేవాలయంలో కొలువు తీరిన స్వామీ వారు

## ఈ నెల 14 నుంచి ఉప్పర్‌పల్లి శ్రీ వెంకటేశ్వర స్వామీ దేవాలయం పుష్కర (12) వార్షిక బ్రహ్మోత్సవాలు

బుద్వేల్ ఫిబ్రవరి12(ప్రభాత ఉదయం):ఈ నెల 14 నుంచి 16వ తేదీ వరకు రాజేంద్రనగర్ సర్కిల్ ఉప్పర్ పల్లి లోని శ్రీ వెంకటేశ్వర స్వామీ దేవాలయం పుష్కర(12)వార్షిక బ్రహ్మోత్సవాలను ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ ధర్మకర్త సామ యమున భూపాల్ రెడ్డి తెలిపారు. అం దుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. 14వ తేదీన శుక్రవారం సుప్రభాత సేవ తో పూజా కార్యక్రమాలు ప్రారంభమౌతాయన్నారు. విశ్వక్సేనా పూజ, స్వామివారికి అభిషేకాలు, నీరాజన మంత్రపుష్పము ఉంటుందన్నారు. 15వ తేదీన అర్చన, సహస్రనామార్చన, ఎదుర్కోలు ఉత్సవము ఉంటుందన్నారు. మద్యాహ్నం 12:15 నిమిషాలకు శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం నిర్వహిస్తామన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం ఉంటుందని తెలిపారు. సాయంత్రం 6 గం టలకు స్వామీ వార్ల ఉత్సవ విగ్రహాల ఊరేగింపు కార్యక్రమం గ్రామోత్సవం ఉంటుందన్నారు. 16వ తేదీన ఉత్సవ మూర్తుల స్వపనము. వసంతోత్సవము. ఆష్టాకరి హోమం, పూర్ణహుతి, ధ్వజ ఆరోహణము, పవళింపు సేవ కార్యక్రమాలు ఉంటాయన్నారు. ఈ పూజా కార్యక్రమాలకు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలన్నారు.


జన చైతన్య కాలనీ ప్రజలతో సమావేశమైన విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు

## వేసవిలో ఎలాంటి విద్యుత్ సమస్యలు లేకుండ జాగ్రత్తలు తీసుకుంటున్నాం

రాజేంద్రనగర్, ఫిబ్రవరి12(ప్రభాత ఉదయం) : రాజేంద్రనగర్ సర్కిల్ జనచైతన్య పేస్-1, పేస్-2, పేస్-3 కాలనీలలో నివాసం ఉంటున్న ప్రజలతో బుధవారం రాజేంద్రనగర్ విద్యుత్ సర్కిల్ ఎస్ఈ శ్రీరామోహ్మన్, డీఈ పి.రత్నాకర్ రావు లు సమావేశమైనారు. ఆయా కాలనీలల అసోసియేషన్ సభ్యులు విన్నవించుకున్న ప్రతి సమస్యను విన్నారు. విద్యుత్ స్థంబాలు కావాలని, వైర్లు లాగాలని ఈ సందర్భంగా ఆయా కాలనీల ప్రజలు కోరారు. దానికి ఎస్ఈ శ్రీ రామోహ్మన్, డీఈ పి.రత్నాకర్ రావు లు సానుకూలంగా స్పందించారు. త్వరలోనే జనచైతన్య కాలనీలో విద్యుత్ సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

### వేసవిలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండ చర్యలు

వేసవిలో ఎలాంటి విద్యుత్ సమస్యలు తలెత్తకుండ జాగ్రత్తలు తీసుకుంటున్నామని రాజేం ద్రనగర్ విద్యుత్ సర్కిల్ ఎస్ఈ శ్రీరామోహ్మన్, డీఈ రత్నాకర్ రావు లు తెలిపారు. వేసవి సందర్భగా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామన్నారు.


పార్లమెంటులో ఎన్ఐఆర్ డీపీఆర్‌కు నిధులు విడుదల చేయాలని మాట్లాడుతున్న భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి

## ఎన్ఐఆర్ డీపీఆర్‌కు నిధులు కేటాయించాలని పార్లమెంటులో మాట్లాడిన ఎంపీలు

బుద్వేల్, ఫిబ్రవరి12(ప్రభాత ఉదయం): రాజేంద్రనగర్ లోని నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్మెంట్ పంచాయతీరాజ్ (ఎన్ఐఆర్‌డీపీఆర్)కు నిధులు కేటాయించాలని కోరుతు భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణకుమార్ రెడ్డి బుధవారం పార్లమెంటులో మాట్లాడారు. ఆయన తో పాటు ఖమ్మం పార్లమెంటు సభ్యులు ఆర్ రఘురామిరెడ్డి, తమిళనాడు ఎంపీ విజయ్ కుమార్ లు ఇదే అంశాన్ని పార్లమెంటులో లేవనెత్తారు. నాగర్ కర్నూల్ ఎంపీ మల్లు రవి ఎన్ఐఆర్డీపీఆర్ కు నిధులు కేటాయించాలని కేంద్ర గ్రామీణాభివృద్ధి పంచాయతీరాజ్ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ కు లేఖ రాశారు. రాజేంద్రనగర్ లోని జాతీయ గ్రామీణాభివృద్ధి పంచాయతీరాజ్ సంస్థ (ఎన్ఐఆర్డీపీఆర్) 65 సంవత్సరాలుగా గ్రామీణాభివృద్ధి రంగ అభివృద్ధికి ప్రణాళికలు రచిస్తోంది. దేశ విదేశాలకు చెందిన గ్రామీణాభివృద్ధి రంగ నిపుణులకు శిక్షణ ఇస్తుం ది. రాజేంద్రనగర్ లో 200 ఎకరాలలో విస్తరించి ఉన్న ఈ సంస్థ నిర్వాహణకు ప్రతి సంవత్సరం కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వశాఖకు ఇచ్చే వార్షిక బడ్జెట్ లోనుంచి రూ.70 నుంచి రూ. 80 కోట్ల వరకు కేటాయిస్తు వస్తున్నారు. అయితే 2025-26 కేంద్ర బడ్జెట్ లో ఒక్క రూపాయి కూడా ఎన్ఐ ఆర్ డీ పీఆర్ కు ఇవ్వలేదు. దీంతో ఎన్ఐఆర్డీపీఆర్ కు చెందిన ఆకాడమిక్ అసోసియేషన్ ప్రతినిధులు తమ సంస్థలో 222 మంది ఉద్యోగులు ఉన్నారని, వారి కుటుంబ సభ్యులందరు వారిపైనే ఆధారపడి ఉన్నారని, వీరే కాకుండ 300 మంది ఫెన్షనర్లు ఉన్నారని, వీరందరికి జీత భత్యాలు ఇవ్వాలన్నా కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ కేటాయించాల్సిందేనన్నారు. గ్రామీణ యువత, మహిళలు, స్వయం సహాయక సంఘాలు, దేశ, విదేశాలకు శిక్షణ కార్యక్రమాలు ఇవన్నీ ఎలా సాధ్యమని వివిధ పార్టీల ఎంపీల దృష్టికి తీసుకు వెళ్లారు. స్పందించిన ఎంపీలు పార్లమెంటు లో మాట్లాడటం తో ఎన్ఐ ఆర్డీ పీఆర్ ఆకాడమిక్ అసోసియేషన్ ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు. ఎంతో చరిత్ర కలిగిన ఎన్ఐఆర్డీపీ ఆర్ ను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు.

## గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం స్వాధీనం



బుద్వేల్, ఫిబ్రవరి 12 (ప్రభాత ఉదయం): ఆరాంఘర్ చౌరస్తా సమీపంలో పిల్లర్ నెంబర్ 322 వద్ద 36 నుంచి 40 సంవత్సరాల వయస్సు గల వ్యక్తి మృతదేహాన్ని రాజేంద్రనగర్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వివరాలు ఈ విదంగా ఉన్నాయి. ఆరాంఘర్ ప్లై ఓవర్ క్రింద అపస్మారక స్థితిలో ఓ యువకుడు పడి ఉండగా గమనించిన స్థానికులు 100 కు డయల్ చేశారు. సంఘటనా స్థలానికి వెళ్లిన రాజేంద్రనగర్ పోలీసులకు ఆ వ్యక్తి మరణించి కనిపిం చాడు. 5నెలలుగా అదే ప్రాంతంలో యాచకునిగా ఉన్నాడని తెలుసుకున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా మార్చ్యురీ కి తరలించారు. కేసు నమోదు చేసుకున్న ఎస్ఐ భాను ప్రకాశ్ దర్యాప్తు చేస్తున్నాడు.

## అత్తాపూర్ ఇన్స్పెక్టర్ బదిలీ

బుద్వేల్ ఫిబ్రవరి12(ప్రభాత ఉదయం): అత్తాపూర్ ఇన్స్ పెక్టర్ టి.వెంకట్రామిరెడ్డి హెచ్ఎండీఏ ఇన్స్ పెక్టర్ గా బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం పోలీస్ స్టేషన్‌లో డీఐగా పనిచేస్తున్న నాగయ్య బాధ్యతలు తీసుకోనున్నారు.

## మందులు తీసుకున్న సంతోషంలో ముస్లిం సోదరులు




కళ్ళ పరీక్షలు

బుద్వేల్, ఫిబ్రవరి 12(ప్రభాత ఉదయం): చైతన్య రూరల్ డెవలప్‌మెంట్ సోషల్ సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో రాజేంద్రనగర్ సర్కిల్ ఉప్పర్ పల్లి గుడ్ లైఫ్ మినిస్ట్రీస్ ఆవరణలో బుధవారం జరిగిన మెడికల్ క్యాంపు కు విశేష స్పందన లభించింది.

### సొంత కుటుంబికుల్లా చూసుకున్నారు : ఏ జే దయానంద్ :

నాకు 70 సంవత్సరాలు. కుటుంబీకులకు భారం కాకుండా నెల రోజులకు సరిపడ మందులను పొందుకోవడం ఎంతో సంతోషంగా ఉంది. వైద్య పరీక్షలే కాదు సొంత వారిలా దగ్గర ఉండి రిజిస్ట్రేషన్ చేయించడం, సౌకర్యవంతంగా మరియు కంఫర్ట్‌గా మేము ఫీల్ అవుతున్నామో లేదో చూసుకోవడం ఈ సంస్థ యొక్క ప్రత్యేకత గా గుర్తించాను. ఈ వైద్య శిబిరంలో వైద్య సేవలతో పాటు ప్రేమ ఆప్యాయతలను కూడా ఉచితంగా పొందుకున్నాను.

### సమయానికి దేవునిలా సహాయపడ్డారు: సుల్తానా బేగం

కంటి చూపు రోజు రోజుకు తగ్గిపోతుంది అని, దగ్గర వున్న అక్షరాలు కూడా చదవలేకపోతున్నా అని ఎంతో బాధ పడుతున్న సమయంలో సోషల్ మీడియా ద్వారా ఈ టీవీ ఎంతో నచ్చింది.

### ఏర్పాట్లు చాలా బాగా చేశారు : వెంకట్ రెడ్డి , హైదర్ గూడ :

ఉప్పర్‌పల్లిలో బుధవారం జరిగిన ఉచిత మెగా వైద్య శిబిరంలో ఏర్పాట్లు ఎంతో చక్కగా చేశారు. వైద్యం కోసం వచ్చే వారికి ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిర్వాహకులు జాగ్రత్తలు తీసుకున్నారు . అన్ని రకాల పరీక్షలను ఓపికగా చేశారు . ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయడం సంతోషకరం.

## సల్లా సౌజన్యకు జన్మ దిన శుభాకాంక్షలు తెలిపిన కుటుంబ సభ్యులు, సహచర ఉద్యోగులు, శ్రేయోభిలాషులు



సల్లా సౌజన్య


సల్లా సౌజన్యకు శుభాకాంక్షలు చెబుతున్న యువజన కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు హరి ప్రసాద్

బుద్వేల్, ఫిబ్రవరి 12(ప్రభాత ఉదయం): ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం లో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా పనిచేస్తున్న డాక్టర్ సల్లా సౌజన్య జన్మదిన వేడుకలకు బుధవారం ఘనంగా నిర్వహించారు. సహచర ఉద్యోగులు, స్నేహితులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆమెకు జన్మ దిన శుభాకాంక్షలు తెలియజేశారు. సల్లా సౌజన్య సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో, సిరి సంపదలతో నిండు నూరేళ్ళు జీవించాలని భగవంతున్ని ప్రార్తిస్తున్నామన్నారు. జన్మ దిన శుభాకాంక్షలు తెలిపిన వారిలో హరి ప్రసాద్ తది తరులు ఉన్నారు.

## తోలుకట్టలో కోడి పందాలు ఆడుతున్న 64 మంది ఆరెస్ట్


రాజేంద్రనగర్ డీసీపీ చింతమనేని శ్రీనివాస్

బుద్వేల్, ఫిబ్రవరి12(ప్రభాత ఉదయం): మొయినాబాద్ మండలం తోలుకట్ట గ్రామంలోని ఫామ్ హౌజ్ లో కోళ్ల పందాలు ఆడుతున్న స్థావరంపై రాజేంద్రనగర్ ఎస్ఓటీ పోలీసులు, మొయి నాబాద్ పోలీసులు దాడులు చేసి 64 మందిని అరెస్ట్ చేసినట్లు రాజేంద్రనగర్ డీసీపీ చింతమనేని శ్రీనివాస్ తెలిపారు. బుధవారం సాయంత్రం ఆయన రాజేంద్రనగర్ డీసీపీ కార్యాలయం లో నిందితుల వివరాలను వెల్లడించారు. గోదావరి జిల్లా కు చెందిన శివకుమార్ వర్మ అలియాస్ గబ్బర్ సింగ్ అధ్వర్యంలో ఈ కోడి పందాలు జరుగుతున్నాయన్నారు. విశ్వసనీయ సమాచారం మేరకు మొయినాబాద్ తోలుకట్ట లోని ఫామ్ హౌజ్ పై మంగళవారం సాయంత్రం 7:30 గం టలకు రాజేంద్రనగర్ ఎస్ఓటీ పోలీసులు, మొయినాబాద్ పోలీసులు దాడులు చేశారన్నారు. కోడి పందాలు అడుతున్నారంటే నలుగురైదుగురు అనుకుని వెళ్లడం జరిగిందని, అక్కడికి వెళ్లి చూడగా పెద్ద సెటప్ చేసి కోడి పందాలను ఆడుతున్నట్లు తెలిసిందన్నారు. కోడి పందాలను అడుతున్న వారంతా ఆంధ్రప్రదేశ్ కు చెందిన వారేనని గుర్తించడం జరిగిందన్నారు. కోడి పందాలు నిర్వహిస్తున్న శివకుమార్ వర్మ తో పాటు మరో 63 మందిని ఆరెస్ట్ చేసినట్లు డీసీపీ చింతమనేని శ్రీనివాస్ తెలిపారు. వారిలో 53 మంది ఆంధ్రప్రదేశ్ వారు కాగా, నలుగురు పందెం కోళ్లను తీసుకువచ్చిన వారని, ఏడుగురు కూకట్ పల్లి ప్రాంతానికి చెందిన వారు ఉన్నట్లు గుర్తించామన్నారు. వారి నుంచి రూ.30లక్షలకు పైగా నగదు, 84 పందెం కోళ్లు, 46 కోడి కత్తులు, 55 కార్లు, 64 స్మార్ట్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నామన్నారు.

### నిబంధనలకు విరుద్ధంగా ఫామ్ హౌజ్ నడిపితే చర్యలు తప్పవు : డీసీపీ శ్రీనివాస్

నిబంధనలకు విరుద్ధంగా ఫామ్ హౌజ్ నడిపితే చర్యలు తప్పవని రాజేంద్రనగర్ డీసీపీ చిం తమనేని శ్రీనివాస్ నిర్వాహకులకు హెచ్చరించారు. సమీప గ్రామస్తులకు సౌండ్ పొల్యుషన్ వచ్చినా. నిబంధనలకు విరుద్ధంగా ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించిన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.



## జిఎంఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ

మూసాపేట్, ఫిబ్రవరి 12(ప్రభాత ఉదయం) దేవరకద్ర నియోజకవర్గం మూసాపేట్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు జిఎంఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్టడీ మెటీరియల్ దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి పంపిణీ చేశారు . అనంతరం మూసాపేట్ పట్టణంలో సీసీ రోడ్లు, మహిళ సంఘాల కమ్యూనిటీ హాల్, ముదిరాజ్ కమ్యూనిటీ హాల్ నిర్మాణాలు, కొమ్మిరెడ్డి పల్లి గ్రామంలో సీసీ రోడ్లు, ముదిరాజ్ కమ్యూనిటీ హాల్ నిర్మాణాలకు నిర్వహించిన భూమి పూజ కార్యక్రమాలలో ఎమ్మెల్యే జియంఆర్ పాల్గొన్నారు.



## ఘనంగా శ్రీ వెంకటేశ్వర స్వామి రథోత్సవం

కొత్తకోట, ఫిబ్రవరి 12(ప్రధాన ఉదయం) కొత్తకోట పట్టణ సమీపంలోని శ్రీ వెంకటగిరి వెంకటేశ్వర స్వామి రథోత్సవం (తేరు) బుధవారం ఘనంగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.

## పంచాయతీ కార్మికుల జీవితాలతో చెలగాటం ఆడుతున్న రాష్ట్ర ప్రభుత్వం



కొత్తకోట, ఫిబ్రవరి 12(ప్రభాత ఉదయం) రాష్ట్ర ప్రభుత్వము గ్రామపంచాయతీ కార్మికుల జీవితాలతో చెలగాటమాడుతుందని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బొబ్బిలి నిక్సన్ ఆరోపిం చారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పంచాయతీ కార్మికులకు ఉద్యోగస్తుల పాటగా మొద టి వారంలో అకౌంట్ లో వేతనాలు జమ చేస్తామని హామీ ఇచ్చారని చెప్పారు. ఫిబ్రవరి 12వ తేదీకి గడుస్తున్న నేటికీ జనవరి నెల వేతనాల మాటే గతి లేదని ఆయన పేర్కొన్నారు. గత సంవత్సరము అక్టోబర్ నెల నుండి గ్రామ పంచాయతీ కార్మికులకు వేతనాలు ఇవ్వడం లేదని ఒకపక్క అధికారులు వేధిస్తున్నారని ఆయన పేర్కొన్నారు.ప్రతినెల వేతనాలకు గ్రామపంచాయతీ కార్మికులు ఇబ్బంది పడకూడదని రాష్ట్రముఖ్యమంత్రి జి. పి కార్మికులకు మీ అకౌంట్ లోని నేరుగా డబ్బులు చెల్లిస్తామని చెప్పడంతో కార్మికులు ఊపిరి పీల్చుకున్నారని . నెల గడిచి 12 తేదీ వస్తున్న కార్మికుల జీతాల గురించి పట్టించుకోవడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ తీసుకున్న నిర్ణయం వెంట నే అమలు చేయాలని లేనిపక్షంలో ఆందోళన చేపడతామని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో గ్రామపంచాయతీ కార్మికులు బుజ్జన్న,గోపాల్, బాలరాజ్, తదితరులు పాల్గొన్నారు.



## ఆదిశిల క్షేత్రాన్ని దర్శించుకున్న నూతన దంపతులు

మల్దకల్ ఫిబ్రవరి 12 (ప్రభాత ఉదయం) జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రం లోని శ్రీ స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాల యాన్ని బుధవారము నూతన దంపతులు స్వామివారిని దర్శించుకున్నారు.గద్వాల పట్టణానికి చెందిన లినవోదయ విద్యాసంస్థలు సుధాకర్ సరస్వతి కుమారుడు రాహుల్ దంపతులు స్వామివారిని దర్శించుకున్నారు.అనంతరం శివాలయంలోని అర్చనాధులు అభిషేకాలు చేశారు.ఆలయ ప్రధాన అర్చకులు మధుసూదనాచార్యులు పూజలు చేయించి ఆలయ వ్యవస్థాపక వంశీయులు పట్వారి ప్రహ్లాద రావు నూతన దంపతులకు శేషవస్త్రం చరిత్ర పుస్తకాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పనులు ప్రారంభించాలని కమిషనర్‌కు వినతి

కొత్తకోట, ఫిబ్రవరి 12(ప్రభాత ఉదయం) కొత్తకోట మున్సిపల్ కేంద్రంలో T.U.F.I.D.C నిధుల కింద మంజూరి అయిన కొత్తూరు బాట పనులను తక్షణమే చేపట్టాలని కొత్తకోట మున్సిపల్ కమిషనర్ కు వినతిపత్రం ఇవ్వడం జరిగిందని పట్టణ 11 వార్డు మాజీ కౌన్సిలర్ కొమ్ము భరత్ భూషణ్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంపీ.డీకే అరుణ నిధులనుండి మున్సిపల్ పరిధిలోని 4,7,11, వార్డులో సీసీ రోడ్ల నిర్మాణం కొరకు నిధులను విడుదల చేశారని అట్టి పనులను వెంటనే ప్రారంభించాలని పనులు చేపట్టనిచో నిరాహార దీక్షకు ఉపక్రమించాల్సి వస్తుందని, వినతి పత్రం ద్వారా కమిషనర్ కు తెలియజేసినట్లు మాజీ కౌన్సిలర్ కొమ్ము భరత్ భూషణ్ చెప్పారు.


# గ్రామ పంచాయతీ ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించాలి






### జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్

గద్వాల జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి12(ప్రభాత ఉదయం)గ్రామ పంచాయతీ ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించేందుకు అధికార యంత్రాంగం పూర్తి స్థాయిలో సన్నద్ధం కావాలని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ అధికారులకు ఆదేశించారు.బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో గ్రామపంచాయతీ ఎన్నికల కోసం నియమించిన స్టేజ్ 1, స్టేజ్ 2 అర్.ఓలకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని, ఎన్నికల నిర్వహణకు సంబంధించిన కీలక సూచనలు అందించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల ప్రక్రియను పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా నిర్వహించాలన్నదే తమ ప్రధాన లక్ష్యం అని తెలిపారు. గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ కోసం ముందస్తు గానే అన్ని ఏర్పాట్లను పూర్తి చేసుకోవాలని సూచించారు. జిల్లాలోని 255 గ్రామ పంచాయతీల ఎన్నికల నిర్వహణ బాధ్యతను నిర్వర్తించేందుకు 255 అధికారులకు ప్రత్యేక శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. రిటర్నింగ్ అధికారులకు క్రియాశీలక పాత్ర ఉందని,ఎన్నికల కమిషన్ జారీ చేసిన మార్గదర్శకాలను పాటిస్తూ ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా ఎన్నికల నిర్వహణ చేపట్టాలని ఆదేశించారు. ఎన్నికల కమిషన్ జారీ చేసిన హ్యాండ్ బుక్‌లోని నిబంధనలను పూర్తిగా అధ్యయనం చేయాలని, ఏమైనా సందేహాలు ఉంటే మాస్టర్ ట్రైనర్లను సంప్రదించి అవగాహన పెంచుకోవాలన్నారు. సున్నిత ప్రాంతాలను గుర్తించి ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. చట్టం, శాంతి భద్రతలు కాపాడేందుకు సమన్వయంతో ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. ఎన్నికల కోసం అవసరమైన అన్ని సౌకర్యాలు బ్యాలెట్ పేపర్లు,బ్యాలెట్ బాక్సులు, శిక్షణ కార్యక్రమాలు తదితర వాటిని అందించడం జరగుతుందని అన్నారు.ఎన్నికల నోటిఫికేషన్ ప్రకారం నామినేషన్ల స్వీకరణ, స్క్రూటినీ, ఉపసంహరణను పూర్తిగా పారదర్శకంగా నిర్వహించి, సమయపాలన కోసం గోడ గడియారం ఏర్పాటు చేయడంతో పాటు, అభ్యర్థులు , ప్రతిపాదకుల స్థానికతను ఓటరు జాబితా ద్వారా ఖచ్చితంగా నిర్ధారించాలని సూచించారు. గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ బాధ్యతలను ఎన్నికల కమిషన్ నిబంధనలకు అనుగుణంగా ప్రామాణికంగా నిర్వహించాలని అన్నారు. జిల్లాలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా అధికార యంత్రాంగం సమర్థవంతంగా ఎన్నికల విధులు నిర్వర్తించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగ రావు,డీపీఓ శ్యామ్ సుందర్,రిటర్నింగ్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## రిటైర్డ్ ఎస్ఐ రామచంద్రయ్య సన్మానించిన చదువుల రామస్వామి

శంషాబాద్,ఫిబ్రవరి 12( ప్రభాత ఉదయం) శంషాబాద్ ఆర్ జి ఐ ఏ పోలీస్ స్టేషన్ లో సబ్ ఇన్స్పెక్టర్ గా పని చేస్తూ పదవి విరమణ చేసిన రామచంద్రయ్యను గ్రేటర్ హైదరాబాద్ బేడ బుడగ జంగాల సంగం యువజన విభాగం అధ్యక్షుడు చదువుల రామస్వామి ఘనంగా సన్మానించారు. దాదాపు 44 సంవత్సరాల పాటు పోలీస్ విభాగంలో పనిచేస్తూ ప్రజలకు సేవలు అందించిన గొప్ప అధికారి రామచంద్రయ్య అని రామస్వామి కొనియాడారు. సున్నితమైన మనస్తత్వం కలిగిన రామచంద్రయ్య తన విధి నిర్వహణలో ఎంతోమంది కీ సేవలు అందించారని అన్నారు. ఆయన ద్వారా మేలు పొందినవారు ఎప్పుడు అతన్ని మర్చిపోరని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు బండి శ్రీధర్ యాదవ్ నేమ్య . భుజంగం. కుమార్. మాణిక్యం. జంగస్వామి. రామాంజి. రమణ. శ్రీశైలం యాదవ్. దేవరకొండ బిక్షపతి యాదవ్ తదితరులు సన్మానించారు.

## అపార్ ఐడీల నమోదు, పీ.యం. శ్రీ పనులను వేగవంతంగా పూర్తి చేయాలి: కలెక్టర్ సంతోష్



గద్వాల జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి12(ప్రభాత ఉదయం) అపార్ (APAAR) ఐడీ ల నమోదు, పీ.యం. శ్రీ పనులను వేగవంతంగా పూర్తి చేయాలనీ, నిర్లక్ష్యంగా వ్యవహరించే ప్రధాన ఉపాధ్యాయులపై చర్యలు చేపట్టడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ హెచ్చరించారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలోని తన ఛాంబర్ నుండి జిల్లా విద్యాశాఖ అధికారి, మండల విద్యాధికారులు, హెడ్మాస్టర్లతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ... పీఎం శ్రీ పనులను సంబంధించిన్ నిధులను నిబంధనల మేరకు ఖర్చు పెట్టాలని ఆదే విధంగా APAAR నమోదులో రాష్ట్రములోనే వెనుకబడిన జోగులాంబ గద్వాల జిల్లాగా ఉందని, కేంద్ర ప్రభుత్వం ఆధార్ కార్డు తరహాలో ఆపార్ (APAAR ID) (ఆటోమేటెడ్ పర్మినెంట్ అకడమిక్ అకౌంట్ రిజిస్ట్రీ) తీసుకువచ్చిందని, ఇది విద్యార్థులకు ఆధార్, పాన్ కార్డులాగా ముఖ్యమైన పత్రంగా ఉపయోగపడనుందని, ప్రతి విద్యార్థికి పాఠశాలలు, కళాశాలలు ఈ కార్డును జారీ చేయాల్సి ఉందన్నారు. ఇందుకు గాను పాఠశాలల్లోని విద్యార్థులను మూడు విభాగాలుగా చేసుకోవాలని సూచించారు. మొదటి విభాగంలో విద్యార్థి యొక్క పూర్తి వివరాలు సక్రమంగా ఉంటే APAAR జనరేషన్ కు ఏ ఇబ్బంది లేని పిల్లల లిస్ట్ తయారుచేసుకొని పేరెంట్ ఆమోదం ఫారంలో వారికి APAAR జనరేట్ చేయాలన్నారు. రెండవ విభాగంలో విద్యార్థుల ఆధార్ కార్డులోని వివరాల ప్రకారం పాఠశాలలో గల అడ్మిషన్ రికార్డు, ఆన్ లైన్‌లో UDISE వెబ్-సైట్‌లో విద్యార్థి యొక్క పేరెంట్ డిక్లరేషన్ ప్రకారం మార్పులు చేసి APAAR జనరేట్ చేయాలన్నారు. ఇందుకు గాను అడ్మిషన్ రికార్డులో కరెక్షన్‌లను C&DSE జారీ చేసిన ఉత్తర్వుల ఆధారంగా udiseలో S03 ఫారంతో MRC నందు మండల విద్యాధికారుల ద్వారా అప్డేట్ చేయించాలి. ఆ తరువాత విద్యార్థికి APAAR జనరేట్ చేయాలి. ఇందుకు సంబందించిన ఉత్తర్వులు, పేరెంట్ డిక్లరేషన్ ఫారం, కాన్సెంట్ ఫారం లను అన్ని HM గ్రూప్స్‌లో షేర్ చేయడం జరిగినదన్నారు. మూడవ విభాగం లోని విద్యార్థుల అడ్మిషన్ రికార్డు, udise వివరాలతో ఆధార్ మ్యాచ్ కానీ పిల్లలు, ఆధార్ ప్రకారం రికార్డుల ప్రకారం ఆధార్ కార్డులను సవరించిన తరువాత APAAR జనరేట్ చేయాలన్నారు. అందరు ప్రధానో పాధ్యాయులు ఇట్టి విషయంలో తక్షణ చర్యలు చేపట్టి జిల్లాలోలోని అందరు విద్యార్థులకు APAAR జనరేట్ చేయాలనీ, లక్ష్యం మేరకు నమోదు చేయని ప్రధాన ఉపాధ్యాయులకు మెమో జారీచేయాలని జిల్లా విద్యాధికారికి కలెక్టర్ ఆదేశించారు.



వనపర్తి జిల్లా ఎస్పీకి ఆహ్వాన పత్రం అందజేస్తున్న ఆలయ కమిటీ ప్రతినిధులు

## మహాశివరాత్రి మహోత్సవాలకు ఎస్‌పి గిరిధర్‌ను ఆహ్వానించిన ఆలయ కమిటీ ప్రతినిధులు

కొత్తకోట, ఫిబ్రవరి 12(ప్రభాత ఉదయం) వనపర్తి జిల్లా కొత్తకోట మండలం కానాయపల్లి స్టేజి దగ్గర గల సుప్రసిద్ధమైన శైవక్షేత్రం శ్రీకోటిలింగేశ్వరదత్తదేవస్థానములో జరిగే మహాశివరాత్రి మహోత్సవాలకు వనపర్తి జిల్లా ఎస్పీ రావులగిరిధర్‌ని ఆలయకమిటి ఆలయప్రధానకార్యదర్శి రుమాళ్ళ శేఖర్ ఆలయ అర్చకులు జగదీశ్వర్ లు ఆహ్వానించారు.





## జమ్ములమ్మ దర్శనానికి పోటెత్తిన భక్తులు

### అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి జ్యోతి దంపతులు

గద్వాల జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి12(ప్రభాత ఉదయం) మాఘ శుధ పౌర్ణమి సందర్భంగా గద్వాలలోని శ్రీజమ్ములమ్మ మరియు పరశరామస్వామి జాతర ఉత్సవాలు బుధవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. శ్రీజమ్ములమ్మ అమ్మవారిని దర్శించుకునేందుకు కర్ణాటక, మహారాష్ట్రతో పాటు ఇతర ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. సాయంత్రం అమ్మవారి పల్లకి సేవను ఘనంగా నిర్వహించారు.

### పట్టు వస్త్రాలు సమర్పించిన గద్వాల ఎమ్మెల్యే

గద్వాలలోని శ్రీ జమ్ములమ్మ , పరశరామస్వామి దేవాలయంలో మాఘ శుద్ధ పౌర్ణమి సందర్భంగా నిర్వహించు ఉత్సవాల సందర్భంగా గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి దంపతులు.. అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. ఆలయ అర్చకులు వారికి పూర్ణకుంభ స్వాగతం పలికారు. ఆలయంలో గద్వాల ఎమ్మెల్యే దంపతులతో పాటు తనయుడు సాయిసాకేత్ రెడ్డి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పరశురాముడి గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ ఏడాది కూడా వైభవంగా అమ్మవారి బ్రహ్మోత్సవాలు నిర్వహించడం జరుగుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. జాతరకు తరలి వచ్చే భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తామని చెప్పారు. అమ్మ వారి ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలు, రైతులు అష్టైశ్వర్యాలు, పాడిపంటలతో సంతోషంగా ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ బోయ వెంకట రాములు, వ్యవసాయ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, ఈవో పురేందర్, మాజీ జెడ్పిటిసి పద్మా వెంకటేశ్వర రెడ్డి, మాజీ చైర్మన్ సతీష్, ఆలయ కమిటీ డైరెక్టర్స్ నాయకులు నాగేంద్ర యాదవ్, నాయకులు కార్యకర్తలు, మహిళాలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## డిజిటల్ బోర్డును తప్పక వినియోగించాలి:

### డిఇఓ విజయకుమారి

కూకట్‌పల్లి, ఫిబ్రవరి 12 (ప్రభాత ఉదయం) కూకట్ పల్లి నియోజకవర్గం బాలానగర్ మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న ఐపీఎఫ్ ట్రైనింగు కు మేడ్చల్ జిల్లా విద్యాశాఖాధికారి విజయ కుమారి హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఆమె కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ పాఠశాలలో ఐఎఫ్పీ లను సమర్థవంతంగా వినియోగించి డిజిటల్ బోధనతో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడం ద్వారా విద్యార్థుల అభ్యాసన స్థాయిని పెంచే విధంగా కృషి చేయాలని అన్నారు. ఈ శిక్షణ ద్వారా ఉపాధ్యాయులు ఆయా సబ్జెక్టుల్లో డిజిటల్ బోర్డు వినియోగం పట్ల తగిన నైపుణ్యాలు పెంపొందించుకొని తరగతి గదిలో ప్రతి రోజూ లాగిన్ అయి విద్యార్థులకు చక్కగా పాఠాలు బోధించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు అరుణ జ్యోతి, ఉపాధ్యాయులు వెంకటేశ్వరరావు, బయోలాజికల్ సైన్స్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: MEKALA DAMODAR REDDY. "RNI. Title- Code: TELTEL12231**. Cell:9391089608